జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com



శనివారం | 2-5-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 661 పేజీలు: 4 వెల : రూ.7




* మత్స్యకారుల జీవితాల్లో మార్పు కోసం కూటమి ప్రభుత్వం కృషి * బీచ్‌లకు వెళ్లే రహదారులు మరింత అభివృద్ధి చేస్తాం * 100 గ్రామాల్లో 1400 సోలార్ దీపాలు ఏర్పాటు * పర్యాటక కేంద్రాలుగా తీరప్రాంతం అభివృద్ధి చేస్తాం * ఉత్తరాంధ్ర ఉపాధి అవకాశాలకు ప్రధాన కేంద్రం * కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు * ఎమ్మెల్యే బెందాలంతో కలిసి ఎర్రముక్కాం తీరంలో సోలార్ లైట్లు ప్రారంభం

## సాగరమాలతో..
# ఉద్దానంలో వెలుగులు


**సోంపేట, మే1(వార్త):** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న సాగరమాల ప్రాజెక్టు ద్వారా ఉద్దానం తీర ప్రాంతంలో అభివృద్ధి వెలుగులు వికసిస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇచ్చాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ జిల్లా కలెక్టర్ దినకర్ పుండ్కర్ జాయింట్ కలెక్టర్ ఫర్ మాన్ అహ్మద్ లతో కలిసి శుక్రవారం సాయంత్రం ఎర్రముక్కాం తీరంలో గల నేతాజీ రాక్ బీచ్ వద్ద సుమారు నాలుగు కోట్ల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సాగరమాల ప్రాజెక్టును ప్రారంభించారు. ఇందులో భాగంగా తొలి దశలో బీచ్ లో సోలార్ లైట్లు కేంద్ర మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా వెనుకబడి ఉన్న మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ ప్రాజెక్టును మరింతగా విస్తరించి ఇటు బారువాలోనూ అటు కమిటీ ఇచ్ఛాపురం మండలాల్లోని తీర గ్రామాలకు కూడా అభివృద్ధి వెలుగులు విస్తరిస్తామని అన్నారు. మత్స్యకారుల జీవితాల్లో మంచి మార్పు కోసం కోటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మూలపేట పోర్టు సరవేగంగా అభివృద్ధి చెందుతుందని దానికి అనుగుణంగా మరిన్ని పరిశ్రమలు ఈ ప్రాంతానికి వస్తాయని చెప్పారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెంది ప్రజల బతుకులు మరింతగా మారుతాయని వారి జీవితాలు అభివృద్ధిమయం అవుతాయని అన్నారు. తొలి దశలో తీర గ్రామాల వద్ద బీచులకు వెళ్లేందుకు మంచి రహదారుల నిర్మాణం ఆ ప్రాంతంలో సోలార్ లైట్లు ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని జీవితాలను మత్స్యకారులు బంగారుమయం చేసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో మత్స్యకారుల ఇబ్బందులను తాను స్వయంగా చూశానని, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. మత్స్య సాగరమాల కార్యక్రమం ద్వారా తీరప్రాంతంలోని అన్ని గ్రామాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా మొదటి విడతలో జిల్లాలోని 100 మత్స్యకార గ్రామాల్లో 1400 సోలార్ దీపాలను ఏర్పాటు చేశామని, రెండో విడతలో మరో 1600 దీపాలను అమర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. మూలపేట గ్రీన్‌ఫీల్డ్ పోర్టు, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు పూర్తయి అందుబాటులోకి వస్తే.. ఉత్తరాంధ్ర ప్రాంతం ఉపాధి అవకాశాలకు ప్రధాన కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నడుమూరు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బెందాలం అశోక్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జనసేన ఇన్చార్జి దాసరి రాజు సీనియర్ టిడిపి నాయకులు జీకే నాయుడు, సూరాడ చంద్రమోహన్, మద్దు కుమార్ మత్స్యకార సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.





### రైల్వే అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి భూమి పూజ

**ఇచ్ఛాపురం, మే1 (వార్త):** కవిటి మండలం అర్ కరాపాడు వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి 64 కోట్లరూపాయలతో, జాడుపూడి వద్ద మరో రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 64 కోట్ల రూపాయలుతో నిర్మించడానికి కేంద్ర విమానయాన శాఖా మంత్రిమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బెందాలం అశోక్ , జెడ్ అర్ యు సి సి సభ్యులు శ్రీనివాస్ రౌలో, ఈస్ట్ కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ డిఅర్ఎం సునిల్ కుట్టి, సిఏవో జోషేఫ్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ చంద్రమోహన్ నాయక్, ఏఎంసి చైర్మన్ బుడ్డ మనించంద్ర ప్రకాష్, పొందాల కృష్ణారావు, సీపాన వెంకటరమణ, ఎర్రరాబాసుదేవ్ ప్రధాన, బర్ల చిన్న బాబు, సదానంద రౌలో, బుడ్డ వాసుదేవ, నర్తు పురుషోత్తం, పి సంతోష్ కుమార్ పట్నాయక్, వాసు, బసవకొత్తూరు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## బీసీల సామాజిక స్థితిగతులపై..
# రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ ఆరా

* శ్రీకాకుళం కలెక్టరేట్‌లో బీసీ రిజర్వేషన్లపై బహిరంగ విచారణ * వినతులు సమర్పించిన వివిధ కుల సంఘాలు

**శ్రీకాకుళం, మే1 (వార్త):** రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల (బీసీ) రిజర్వేషన్ల ఖరారుపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించింది. కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలసి జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల నుంచి కీలక సమాచారాన్ని సేకరించడంతో పాటు, వివిధ కుల సంఘాల ప్రతినిధుల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో చైర్మన్ సమీక్ష నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి నుంచి గత ఎన్నికలకు సంబంధించిన సర్పంచ్ స్థానాల వివరాలు, వాటిలో బీసీలకు కేటాయించిన సీట్లు, వాస్తవంగా గెలుపొందిన బీసీ అభ్యర్థుల సంఖ్య తదితర నివేదికలను కోరారు. అదేవిధంగా జిల్లా పరిషత్ సీఈఓ నుంచి జడ్పీటీసీ స్థానాల వివరాలు, మున్సిపల్ కమిషనర్ల నుంచి పట్టణ ప్రాంతాల్లో బీసీ అభ్యర్థుల గెలుపు శాతాలను అడిగి తెలుసుకున్నారు. బీసీల ఆర్థిక, సామాజిక స్థితిగతులను అంచనా వేసేందుకు వీలుగా హౌసింగ్ తదితర సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను కూడా అధికారులను కోరారు.

### కుల సంఘాల విజ్ఞప్తులు..

ఈ సందర్భంగా పలు కుల సంఘాల ప్రతినిధులు కమిషన్‌కు తమ సమస్యలను వివరించారు. ఉత్తరాంధ్ర యాదవ సంఘం ప్రతినిధులు తమను బీసీ-డి నుంచి బీసీ-బి గ్రూపులోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. అత్యంత వెనుకబడిన తరగతుల కోసం ప్రత్యేక గ్రూపును ఏర్పాటు చేసి, వారికి విడిగా రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ దుర్గారావు వెనుకబడిన తరగతుల్లో ఇప్పటికే అభివృద్ధి చెందిన కులాలతో కులవృత్తులపై ఆధారపడిన అత్యంత వెనుకబడిన కులాల వారు పోటీ పడలేకపోతున్నారని ఎం.బి.సి గ్రూపు ఏర్పాటు ద్వారానే తమకు న్యాయం జరుగుతుందని కోరారు.



### వినతులు పరిశీలించి నివేదిక అందజేస్తాం..

ఈ సందర్భంగా చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ, జిల్లా పర్యటనలో భాగంగా అందిన వినతులు, అధికారుల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట్రామన్, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి వినాయకం, ఈడి బీసీ కార్పొరేషన్ గడ్డెమ్మ , కమిషన్ నోడల్ అధికారులు పట్టణ అభివృద్ధి శాఖ నుండి పి.వి.వి ప్రసాదరావు, పంచాయతీరాజ్ శాఖ నుండి భారతి సౌజన్య, శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్ కుర్మారావు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఐఐఐటీల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్

* నేటి నుంచే దరఖాస్తుల స్వీకరణ
* జూలై 1 నుంచి తరగతులు ప్రారంభం
* వర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ మధుమూర్తి, రిజిస్ట్రార్, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్

**శ్రీకాకుళం, మే 1 (వార్త):** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని నాలుగు ఐఐఐటీ క్యాంపస్‌లలో (నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం) ఆరేళ్ల సమీకృత బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదలైంది. పదో తరగతి ఫలితాలు వెలువడిన నేపథ్యంలో అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతం చేస్తూ వర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. మధుమూర్తి, రిజిస్ట్రార్, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ వివరాలను వెల్లడించారు. ఆన్‌లైన్ దరఖాస్తులు మే 1 నుంచి మే 30 వరకు చేసుకోవచ్చన్నారు. జూన్12న ఎంపిక జాబితా విడుదల చేస్తామని తెలిపారు. జూలై 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయన్నారు. గత ఏడాది జూలై 15న తరగతులు ప్రారంభం కాగా, ఈసారి 15 రోజుల ముందుగానే అంటే జూలై 1 నుంచే పీయూసీ-1 తరగతులను ప్రారంభించాలని విశ్వవిద్యాలయం నిర్ణయించిందన్నారు. పాత విద్యార్థులకు జూన్ 29 నుంచే విద్యా సంవత్సరం (2026-27) మొదలవుతున్నందున, నూతన విద్యార్థులు కూడా వారితో పాటే అకడమిక్ క్యాలెండర్‌ను అనుసరించేలా ఈ మార్పు చేశారన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# కిడ్నీకాటుకు కూలీ మృతి

**కవిటి, మే1(వార్త):** కవిటి ఉద్దానంలో కిడ్నీ వ్యాధి కాటుకు ఓ నిండు ప్రాణం బలైంది. ఎర్ర గోవింద పుట్టుక గ్రామానికి చెందిన ఎర్ర కృష్ణ(48) అనే వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. కొద్ది నెలలుగా కిడ్నీ వ్యాధికి గురై మందులు వాడుతూ తీవ్ర అస్వస్థతకు గురై తనువు చాలించాడు. కిడ్నీ వ్యాధితో తల్లడిల్లుతున్న ఈ ప్రాంతంలో ఇప్పటికే వందలాదిమంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ కోవలోనే కర్ర మిల్లులో కార్మికుడిగా పనిచేస్తూ తన నిరుపేద కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్న కృష్ణ ఇటువంటి వ్యాధి బారిన పడి ప్రాణాలు కోల్పోవడంతో ఆ కుటుంబం ఎంతగానో తలడిల్లుతోంది. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. తీవ్రంగా వెనుకబడిన సామంత్య సామాజిక వర్గానికి చెందిన కృష్ణకు కూలి పనులు తప్ప మరో ఆదాయ మార్గం లేదు. ఇటువంటి తరుణంలో ఆ కుటుంబం భవిష్యత్తు అయోమయంలో పడింది. ఇటువంటి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరుతూ గ్రామ యువకులు కోరుతున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

### - టీడీపీ మండల అధ్యక్షుడు బావన దుర్యోధన

**మందస, మే1(వార్త):** పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటోందని తెలుగుదేశం పార్టీ మందస మండల అధ్యక్షుడు బావన దుర్యోధన అన్నారు. మందస మండలంలోని బాలిగాంలో శుక్రవారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందన్నారు. ఆర్థిక సమస్యలున్నప్పటికీ, ప్రతీ నెల ఒకటో తేదీనే ఫించన్లు అందజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పలాస నియోజవర్గ శాసన సభ్యురాలు గౌతు శిరీషమ్మ ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ల పంపిణీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీంతో కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## శభాష్ ఝూన్సీ

### -ఇంగ్లీష్ మీడియంలో పరీక్షలు రాసి.. విజయం

### -పదో తరగతి ఫలితాల్లో ప్రథమస్థానం



**మందస, మే1(వార్త):** ఇంగ్లీష్ మాట్లాడాలంటే ఎంతోమందికి భయం.. విద్యార్థి దశలో ఈ భయం మరీ ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఇంగ్లీషు, మేథ్స్, పీఎస్ సబ్జెక్టలంటే కాస్తా.. భయం చూపుతారు. కానీ.. ఓ గిరిజన విద్యార్థిని తాను ఇంగ్లీషులోనే పదవ తరగతి పరీక్షలు రాస్తానని, పట్టుబట్టి మరీ ఇంగ్లీషు మీడియంలో పరీక్షలు రాసింది. 575మార్కులు సాధించింది. అందరి ప్రశంసలు అందుకుంది. మందస మండలంలోని పట్టులోగాం గిరిజన ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో సవర ఝూన్సీ అనే విద్యార్థిని 10వ తరగతి చదువుతోంది. 2025-26 విద్యా సంవత్సరానికి జరిగిన పదో తరగతి పరీక్షల్లో తాను ఇంగ్లీషు మీడియంలో పరీక్షలు రాస్తానని చెప్పడంతో.. ఉపాధ్యాయులు అంగీకరించారు. ఇన్విజిలేటర్లు ప్రత్యేకంగా ఇంగ్లీషు మీడియం పరీక్షా పేపర్లను రప్పించి, ఝూన్సీకి అందజేశారు. ఏమాత్రం భయపడకుండా ఝూన్సీ ఆంగ్ల మీడియంలో పరీక్షలు రాసింది. 600మార్కులకు 575మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. అంతేకాదు, గిరిజన ఆణిముత్యంగా పలువురి ప్రసంశలు అందుకుంది. ఈ సందర్భంగా పట్టులోగాం ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థిని సవర ఝూన్సీని ప్రధానోపాధ్యాయురాలు తమ్మినాన శారద, ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. తెలుగు మీడియం విద్యార్థిని అయినప్పటికీ, ఇంగ్లీష్ మీడియంలో చదివి 575మార్కులు సాధించి పాఠశాలకు, సొంత గ్రామానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. కాగా, పట్టులోగాం ఆశ్రమంలో ఫలితాలలో 16ప్రథమ శ్రేణి, ఒకటి ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారని హెచ్ఎం తమ్మినాన శారద తెలిపారు.

## ఇంటింటికీ పెన్షన్ పంపిణీ



**పలాస, మే 1 (వార్త):** వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం గ్రామంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేసుశారాం 'పేదల సేవలో'సామాజిక సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ పాల్గొని గ్రామంలోని పెన్షన్ లబ్దిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు,పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నార

## జోరుగా జనసేన సభ్యత్వాలు



**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** ఇచ్ఛాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు 500 చేసి జిల్లాలో 7వ స్థానంలో కొనసాగుతున్నట్లు మండల నాయకులు చీకటి కృష్ణయ్య చెప్పారు. జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రతి గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు చైతన్య పరిచి, అవగాహన చేసి ప్రజలు నేరుగా సాదక్ లు వద్ద జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకునే దిశగా కృషి చేస్తానని చెప్పారు.

## ఆకట్టుకున్న కృష్ణ గాత్ర కచేరి




**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** శ్రీకాకుళంలోని బాపూజీ కళామందిర్‌లో శ్రీకాకుళం మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ వ్యవస్థాపకులు డాక్టర్ మావుదురి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో జరిగి తాళ్లపాక అన్నమాచార్యుల 618వ జయంతి ఉత్సవాలు సందర్భంగా. ఇచ్ఛాపురానికి చెందిన ఆశి క్రిష్ణ గురుస్వామి తన గాత్రంతో కచేరీ చేసి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## హరిపురంలో ఘనంగా మేడే వేడుకలు

**మందస, మే1(వార్త):** మేడే సందర్భంగా శ్రీ సోమేశ్వర కళాసీ యూనియన్, భవన కార్మికులు యూనియన్, జట్టు కళాసీ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. మందస మండలంలోని హరిపురంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడే ప్రాధాన్యతను వక్తలు వివరించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నల్ల షణ్ముఖరావు, ఎర్రయ్య, బి.గున్నయ్య, కె.సురేష్. కొక్కిల మేస్త్రి, పుల్లా వాసు తదితరులు పాల్గొన్నారు.






# పోరాట శక్తికి స్ఫూర్తి మేడే

**మందస, మే1(వార్త):** కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టిందని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనేరు రమేష్ అన్నారు. 140వ మేడే సందర్భంగా శ్రీకాకుళం జిల్లా మందస మండలంలోని గిరిజన గ్రామం కొండలోగాంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం కోశాధికారి కోనేరు రమేష్ మాట్లాడుతూ సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గం... శ్రమ జీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారన్నారు. 8గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారన్నారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలర్పించారని, 1886 మే 3వ తేదీన చికాగోలోని హేస్మేర్ వద్ద పోలీసు కాల్పుల్లో ఒక వైపు రక్తం చిందుతుంటే.. మరోవైపు ఆ రక్తంలో తడిచిన ఎర్రబట్టను తమ జెండాగా పైకెత్తి చూపారన్నారు. కార్మికవర్గ త్యాగం అంటే కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగం తోనే సాధించుకుంటామన్నారు. పారిశ్రామిక విప్లవం ప్రారంభ దినాల్లో శ్రామికులు బానిసలవలే పని చేసేవారని, కార్మికులు రోజుకు 16నుంచి 20గంటల వరకు పని చేసేవారన్నారు. 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారని, ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని ఉండేవి కాదన్నారు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యమని, కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదని, తరచుగా ప్రమాదాలకు గురై మరణించేవారన్నారు. కార్మికులు అమానుష శిక్షలకు గురౌతుండేవారని, తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారన్నారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైందని, యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేయబడిందని, ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మిక వర్గం అర్థం చేసుకుందన్నారు. కార్మిక వర్గం చైతన్యవంతంగా ఉన్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభమైందని, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారన్నారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారని, ట్రేడ్ యూనియన్లు నిర్మించుకోవడం చట్ట విరుద్ధమని పాలకులు ప్రకటించారన్నారు. ట్రేడ్ యూనియన్లను నిషేధించారని, అయినా ట్రేడ్ యూనియన్ల నిర్మాణం వేగంగా సాగిందన్నారు. 1848లో కార్ల్ మార్క్స్ 'కమ్యూనిస్టు ప్రణాళిక'లో 'ప్రపంచ కార్మికులారా ఏకం కండి' అని పిలుపునిచ్చారని, 1871లో ఏర్పడిన మొదటి కార్మికవర్గ రాజ్యం ఫ్రాన్స్‌లో కార్మికవర్గ పోరాటాల ఫలితమే ప్యారిస్ కమ్యూన్ అని ఆయన తెలిపారు. భారతదేశంలో నరేంద్ర మోడీ ఆవలంబిస్తున్న విధానాలను కార్మికుల త్రిప్పికొట్టాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, గిరిజన శ్రమశక్తి సంక్షేమ ప్రధాన కార్యదర్శి సవర నర్సింగరావు, సవర మాధవరావు, శాంతారవు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మందసలో ఘనంగా మేడే వేడుకలు




**మందస, మే1(వార్త):** మేడే వేడుకలు మందసలో ఘనంగా జరిగాయి. మందసలోని సీఐటీయు ఆఫీస్ వద్ద జండా ఆవిష్కరించారు. వక్తలు మాట్లాడుతూ మేడే కార్మిక వర్గం దీక్షా దినమని ప్రపంచవ్యాప్తంగా అన్ని ఖండాల్లో వాడ వాడల్లో ఎర్రజెండా మాత్రమే ఎగురుతుందన్నారు, ఉరికొయ్యిలు, ఆత్మ బలిదానాలు త్యాగాలతో తరతరాలుగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 8గంటల పని దినాలతో సహా 44 కార్మిక చట్టాలను కేంద్రంలో బిజెపి కూటమి నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసిందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థల సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గాన్ని యదేచ్ఛగా దోపిడీ చేసుకోవడానికి లేబర్ కోడలు తీసుకొచ్చారని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంపదను కార్పొరేటర్ సంపదగా మార్చేస్తున్నాయని దీనితో సంపద సృష్టిస్తున్న శ్రమజీవులు తీవ్రమైన దోపిడీకి గురవుతున్నారని అన్నారు. గత 12 సంవత్సరాలుగా కనీస వేతనాలు సవరించకపోవడంతో అతి తక్కువ వేతనాలతో కార్మికులు దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు అనుసరిస్తున్న విధానాల వలన "ధరలు ఆకాశానికి - వేతనాలు పాతాళానికి" ఉన్నాయని కనీస వేతనాలు కూడా ఇవ్వకపోతే కుటుంబాన్ని ఏ విధంగా పోషించగలరని ప్రశ్నించారు. కనీస వేతనం 30 వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్కీం వర్కర్లకు వేతనాలు పెంచాలని, కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, జిల్లాలో జీడి, కొబ్బరి, గ్రానైటు మొదలగు పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లరద్దు చేసే వరకు ప్రజల మద్దతుతో ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవ అధ్యక్షుడు మట్ట ఖగేశ్వరరావు, కార్యదర్శి కె.కేశవరావు, రైతు సంఘం మండల కార్యదర్శి పి.దేవేంద్ర, ఆర్.దిలీప్ కుమార్, మట్ట ధర్మారావు, బి.కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# పలాస డిపోలో ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన శిరీష

**పలాస, మే 1 (వార్త):** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో పలాస బస్ డిపోలో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.పి 4 కార్యక్రమంలో భాగంగా మార్గదర్శి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శాసనపూరి మురళి ఆర్థిక సహకారంతో శుక్రవారం ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఆర్వో వాటర్ ప్లాంట్‌ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తన చేతుల ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ ప్రోత్సహించబడతాయని తెలిపారు. ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. పలాస బస్ డిపోకు రోజువారీగా వచ్చే ప్రయాణికులు, సిబ్బంది ఈ ప్లాంట్ ద్వారా లబ్ధి పొందనున్నారని అధికారులు తెలిపారు. సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి సహకరించిన మురళిని ప్రజాప్రతినిధులు,



స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో, జవాహాబ సివిఏపియు టీం మెంబెర్స్ ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆర్టీసీ సిబ్బంది, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథంలో గోవిందపురం



**పలాస, మే 1(వార్త):** పలాస నియోజకవర్గంలో అభివృద్ధి జోరు రోజురోజుకు పెరుగుతోంది. ఎమ్మెల్యే గౌతు శిరీష మార్గదర్శకత్వంలో వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం గ్రామంలో జల జీవన్ మిషన్ (ఇంటింటికి కుళాయి నీరు) పైపులైన్ పనులు శుక్రవారం ప్రారంభించారు. రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ చేతుల మీదుగా పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమానికి భారీగా తరలి వచ్చిన గ్రామ ప్రజలు నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుచ్చ ఈశ్వరరావు మాట్లాడుతూ"ప్రజలకు అవసరమైనది మాటలు కాదు... పనులు. టీడీపీ అదే చేస్తోంది"అని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్‌ను వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు. గోవిందపురం గ్రామంలో ఈ పనులు పూర్తయితే ప్రజలకు నీటి కష్టాలు పూర్తిగా తొలగిపోతాయని చెప్పారు. మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ మాట్లాడుతూ "టీడీపీ అంటే అభివృద్ధి... అభివృద్ధి అంటే టీడీపీ"అని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రాథమిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ పడకుండా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రతి కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న నీటి సమస్యకు పరిష్కారం దొరకడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ గణేష్, కో ఆప్షన్ సభ్యులు విఘ్నేష్ శంకర్, ఎస్ఎంసి చైర్మన్ శ్రీను స్థానిక టీడీపీ నాయకులు చంద్రయ్య, మోహన్ రావు, అప్పారావు, అప్పలస్వామి, వెంకటరావు, చినబాబు కార్యకర్తలు, కృష్ణార్జున యువ సైన్యం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నరసన్నపేటలో ఆధునిక సైరన్ వ్యవస్థ ప్రారంభం

**నరసన్నపేట, మే 1(వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఆధునిక సైరన్ వ్యవస్థను శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పట్టణాల తరహాలో భద్రతా సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ముందస్తు హెచ్చరికలు అందించడంలో ఈ సైరన్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సమయానికి సమాచారం అందితే ప్రమాదాల తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొంటూ, సైరన్ శబ్దాన్ని గుర్తించి ప్రజలు వెంటనే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థలు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఇలాంటి సదుపాయాలు మరింత ప్రయోజనకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఈ సైరన్ వ్యవస్థ ప్రారంభాన్ని స్థానికులు స్వాగతిస్తూ, ప్రాంత భద్రతకు ఇది మేలు చేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంల ఎంపీడీవో, మేజర్ పంచాయతీ కార్యనిర్వాహణాధికారి, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జలుమూరులో రెవెన్యూ సదస్సు



**జలుమూరు, మే 1 (వార్త):** జలుమూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ఆర్డీవో సాయి ప్రత్యూష ఆధ్వర్యంలో, తహసీల్దార్ జె. రామారావు సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా మండలానికి చెందిన రైతులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. మొత్తం 15 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. వీటిని పరిశీలించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆర్డీవో, ఎమ్మార్వో పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇటువంటి సదస్సులు ఉపయోగకరంగా ఉంటాయని, ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయడానికి ఇది మంచి వేదికగా నిలుస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విఆర్వోలు, సర్వేయర్లు, డీటీలు, ఆర్ఐలు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి పింఛను మంజూరు



**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** రాష్ట్ర ప్రభుత్వ విప్ క్యాంప్ కార్యాలయం లో నూతనంగా మంజూరు అయిన కిడ్నీ వ్యాధి గ్రస్తునికి పింఛను అందజేశారు. సన్యాసి పుట్టుగకి చెందిన నీలాపు ఉమాపతి కి ఎన్ టి ఆర్ భరోసా పించన్ 10వేలు రూపాయలు మంజూరు అయ్యింది. ఎమ్మెల్యే బెందాలం ఆశోక్ ఈ పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో దక్కత ఢిల్లీరావు ఎంపిడిఓ ప్రభాకర్, పి.కృష్ణారావు, నీలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సేవలో ముందున్న పలాస ప్రెస్ క్లబ్



**పలాస, మే 1 (వార్త):** పలాసలో సేవాస్ఫూర్తిని పలాస క్లబ్ బృందం శుక్రవారం చేపట్టింది. జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, మెడికల్ షాపుల సహకారంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించి, ప్రజలంతా ఇలాంటి సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే జర్నలిస్టులు సమాజ సేవను ముందుకు తీసుకెళ్లడం అభినందనీయమని ఎమ్మెల్యే శిరీష పేర్కొన్నారు. ప్రభుత్వంపై ఆధారపడకుండా డాక్టర్లు, మెడికల్ అసోసియేషన్‌ల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సేవాభావానికి నిదర్శనమని ఆమె కొనియాడారు. ఈ మెగా క్యాంప్‌లో డాక్టర్లు మల్లేశ్వరరావు, భీమారావు, హేమచందర్, కూన మోహనబాబు, రామ నరేష్, కూన పవన్ కుమార్, రోహిత్, కృష్ణ చంద్ర త్రిపాఠీ, టి బాలకృష్ణ తదితరులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జర్నలిస్టులు నేతాజీ, జయంత్, సురో, రమేష్, కె. కృష్ణ, ఎన్. రమేష్, పి. కృష్ణ, ఆర్. రమేష్, సంతోష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పలాసలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరం ప్రజలకు ఆరోగ్య భరోసాను అందిస్తూ విశేష ఆదరణ లభించింది.

## హెల్త్ కమిషనర్ దృష్టికి కిడ్నీ సమస్య

**ఇచ్ఛాపురం, మే 1 (వార్త):** బూర్జపాడు గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడి ప్రాణాలు విడిచిన 14 సంవత్సరాల వయసు గల యోగి పరిస్థితి తెలుసుకున్నాక ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసకొని ఇదే అంశం కమీషనర్ అఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సౌరబ్ గౌర్ దృష్టికి తీసుకొని వెళ్ళటం జరిగిందని నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి చెప్పారు. ఇకపై ఉద్దాన ప్రాంతంలో పాఠశాలలోని ప్రతీ విద్యార్థికి ప్రతీ 6 నెలలకు ఒకసారి రక్త పరీక్షలు జరిపి "క్రీయేటినిన్ " స్థాయి చెక్ చేయాలని కోరారు. సానుకూలంగా మాట్లాడారని, ఈ అంశం పరిశీలనలోకి తీసుకుంటామని తెలియజేసారని అన్నారు. ఆ బాబుకు వ్యాధి డిసెంబర్ 2025 లో గుర్తించిన తరువాత రెండు కిడ్నీ లు పాడై దయాలసిస్ స్టేజి లో ఉండగా 4 నెలలలో ప్రాణాలు కోల్పోవటం బాధాకరం, ఒకవేళ ముందుగానే వ్యాధి లక్షణాలు గుర్తించగలిగితే ఆ బాబు ప్రాణాలు కాపాడగలిగే అవకాశం ఉండేవని అన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఘనంగా మేడే

**పలాస, మే 1 (వార్త):** మేడే సందర్భంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో గుప్తేశ్వర తాపీ మేస్త్రి సంఘం మేడే ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పలాస కాశీబుగ్గ మున్సిపల్ మాజీ చైర్మన్ బల్ల గిరిబాబు కార్మిక దినోత్సవం ఉద్దేశించి మాట్లాడారు. కార్మిక శక్తి అంతా ఐకమత్యంగా ఉండి, కార్మిక శక్తి దోపిడీ కాకుండా ఉండాలంటే అందరూ సంఘటితంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంఘం ప్రెసిడెంట్ కుమ్మరి రామారావు, సెక్రటరీ బోర చెన్నారావు, సభ్యులు కుప్పిలి లచ్చయ్య, బారికల పాపారావు, పెద్దలు వల్లభ వైకుంఠరావు, పి లక్ష్మణరావు, కార్మిక సంఘ సభ్యులు, తాపీ మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



# నీలావతి రైల్వే గేటు కష్టాలకు మోక్షం

### వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్, ఎమ్మెల్యే శిరీష

**పలాస, మే 1 (వార్త):** ఉద్దానం ప్రాంత ప్రజల దశాబ్దాల కలనెరవేరే దిశగా అడుగులు పడ్డాయి. పలాస మండలం నీలావతి రైల్వే గేటు వద్ద ఫ్లైఓవర్ (రైల్వే వంతెన) నిర్మాణానికి కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఘనంగా శంకుస్థాపన చేశారు.

### దశాబ్దాల నిరీక్షణకు తెర

నీలావతి రైల్వే గేటు వద్ద వంతెన లేకపోవడంతో పలాస, మందస మండలాల్లోని సుమారు 50కి పైగా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైల్లు వెళ్లే ప్రతిసారీ గేటు పడటంతో గంటల కొద్దీ వేచి ఉండాల్సి వచ్చేది. అంబులెన్స్‌లు సకాలంలో ఆసుపత్రులకు చేరుకోలేక రోగుల ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. విద్యార్థులు, రైతులు పాఠశాలలకు వెళ్లే పిల్లలు, మార్కెట్‌కు వెళ్లే రైతులు నిత్యం నరకయాతన అనుభవించేవారు.

### అభివృద్ధి పథంలో ఉద్దానం

ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, "నీలావతి గేటు సమస్య నా దృష్టికి వచ్చిన వెంటనే రైల్వే శాఖతో సమన్వయం చేసుకుని నిధులు మంజూరు చేయించాం. ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు వంతెన నిర్మాణానికి పునాది వేయడం సంతోషంగా ఉంది," అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ఉద్దానం ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నిర్ణీత కాల వ్యవధిలో ఈ వంతెన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు. వంతెన నిర్మాణ పనులు ప్రారంభం కావడంపై ఉద్దానం వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. "దశాబ్దాల పాటు అనేక



ఇబ్బందులు పడ్డాం. గేటు పడిందంటే చాలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని కూర్చోవాల్సి వచ్చేది. ఎట్టకేలకు మా కష్టాలు తీరుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది," అని స్థానిక రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో జనసైనికులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నారాయణసేవలో శ్రీ సత్యసాయి విద్యార్థులు



**పలాస, మే 1(వార్త):** భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారు తన అవతార దివ్య సందేశాలలో ఎల్లప్పుడూ ముఖ్యంగా అందరిని సేవించు-అందరిని ప్రేమించు అని చెబుతూ, ప్రతీవారు వారి వారి రోజువారీ ఖర్చులు తగ్గించుకొని (సెల్లింగ్ ఆన్ డిసైర్స్-(సిఓడి) తద్వారా పొదుపు చేసిన మొత్తంతో సమాజానికి సేవలు చేయమని సందేశాన్ని ఇచ్చేరు. రామకృష్ణాపురము లోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్ధి విద్యార్థులు, గత 11 సం!!ల నుండి వాళ్ళ వాళ్ళ పాకెట్ మనీలో కొంత మిగిల్చికొంటూ, తద్వారా మిగిలిన మొత్తంతో ప్రతీనెల 1వ తారీఖున నారాయణసేవ చేస్తున్నారు. శుక్రవారం మే 1వ తారీకు సందర్భంగా షిర్డీసాయి మందిరం దగ్గర్లో ఉన్న నారాయణలకు ఆహార ప్రసాదం స్వామివారి విభూతి, స్వామి చిత్రపటాన్ని నారాయణసేవా ఇంఛార్చ్ దాలేసు, ఉపాధ్యాయులు హేమ మేడమ్, గోపాల్, జగదీష్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాయుడు గారి ఫౌండేషన్ ఐదో వార్షికోత్సవం



**జలుమూరు, మే 1 (వార్త):** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీముఖలింగేశ్వర క్షేత్రంలో సమాజ సేవ లక్ష్యంగా స్థాపించబడిన "నాయుడు గారి ఫౌండేషన్" ఐదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీముఖలింగం గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు నాయుడుగారి రాజశేఖర్ ఆధ్వర్యంలో స్వర్గీయ నాయుడు గారి తవిటి నాయుడు జ్ఞాపకార్థం అభాగ్యులు, వృద్ధులు, మహిళలకు సుమారు పదివేల రూపాయల విలువ చేసే చీరలు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా ఫౌండేషన్ తరపున గ్రామ సేవ, రామసేవ లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు జేవల్ ఎన్. శైలజ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను దోచుకుంటున్న పాలకవర్గాలు

### - పీడీఎం నాయకుడు వీరాస్వామి



**పలాస, మే 1 (వార్త):** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నిలదీస్తూ దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో మాకనపల్లి (భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల) విగ్రహాల వద్ద శుక్రవారం మేడే సభ నిర్వహించారు. ఈ సభకు పిడిఎం జిల్లా నాయకులు సాలిని. వీరస్వామి అధ్యక్షత వహించారు. సభలో కార్మిక సంఘాల నాయకులు తెప్పల. సింహాద్రి ,బుడత బాలరాజు వివిధ కార్మిక సంఘం నాయకులు, ప్రగత శీల కార్మిక సమైక్య, పౌర హక్కుల సంఘం, వామపక్ష నాయకులు మాట్లాడారు. ప్రధాన వక్తలు మాట్లాడుతూ 140 మే డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా దేశంలో కార్మికుల పట్ల వాళ్ళ శ్రమకు తగ్గ ఫలితం ఇప్పటివరకు పెట్టుబడుదారులు సామ్రాజ్యవాదులు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని వారు మండిపడ్డారు. చారిత్రకంగా కనపడుతున్న నేపథంలో భారతదేశంలో అనేక కార్మిక పోరాటాల ఫలితంగా వచ్చిన కార్మికుల హక్కులను, చట్టాలను నేడు కేంద్ర ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా ఆహక్కులను తొలగిస్తూ వాటి స్థానంలో నాలుగు నల్ల చట్టాలను తీసుకొచ్చి కార్మికుల బ్రతుకులలో విధ్వంసాన్ని సృష్టిస్తున్నదని వక్తలు వాపోయారు. పెట్టుబడిదారులకు బడా కార్పొరేట్లకు అనుకూలమైనటువంటి విధానాలను తీసుకొచ్చి కార్మికులను వీధుల్లో పడేసే పెద్ద కుట్రలకు పూనుకుంటుందని అన్నారు. మనిషి బ్రతకటానికి కావలసిన కనీస వేతనాల కూడా కార్మికులకు చెల్లించకుండా అర్థాకలితో జీవించే విధంగా కనీస వేతనం చెల్లించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భీమా సౌకర్యము, వైద్య సౌకర్యం మౌలిక సదుపాయాలు లేకుండా ఆ సంగటిత కార్మిక వర్గంపై తీవ్రమైన దోపిడీ చేస్తుందని తెలిపారు. ఈ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు ఏకం కావాలని, ఢిల్లీ, నోయిడ, ఉత్తరప్రదేశ్లో జరుగుతున్నటువంటి కార్మికుల పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని, ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సభలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న మహిళలు కార్మికులు రోజువారి వేతనాలు కోసం పనిచేస్తున్న కార్మికులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పలాసలో ఇంటింటికీ పింఛన్ల పంపిణీ

### -లబ్ధిదారులతో ముచ్చటించిన కేంద్రమంత్రి, ఎమ్మెల్యే



**పలాస, మే 1 (వార్త):** పలాస మండలంలోని రామకృష్ణ పురం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం పండుగలా సాగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నేరుగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. నేరుగా ఇంటివద్దకే వెళ్లి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, లబ్ధిదారుల ముంగిటకే వెళ్లి కేంద్రమంత్రి, ఎమ్మెల్యే స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్లు అందజేస్తున్న సమయంలో వారు ప్రతి ఇంటికి వెళ్లి వృద్ధులు, వికలాంగులు, వితంతువుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. కేంద్రమంత్రి తమ వీధిలోకి వచ్చి, తమ కష్టసుఖాలు విచారించడంతో రామకృష్ణ పురం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. "ప్రజల కష్టాలను నేరుగా తెలుసుకుని, వారికి సేవ చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తాం."కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ పలాస నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## జమ్మూ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### -ఆర్మీ ఉద్యోగికి తీవ్ర గాయాలు



**నరసన్నపేట, మే 1 (వార్త):** జమ్మూ జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆర్మీ ఉద్యోగి తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే, మండలంలోని గెడ్డయ్యపేట గ్రామానికి చెందిన పవన్ ద్విచక్ర వాహనంపై నరసన్నపేట నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పవన్‌కు కాలర్ బోన్ విరగడంతో పాటు శరీరంలోని పలుచోట్ల తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.

## కళింగ వైశ్యులకి రిజర్వేషన్లు కల్పించాలి



**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** రాజీవ్ రంజాన్ మిశ్రా అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన డెడికేటెడ్ కమిషన్ శ్రీకాకుళం పర్యటన సందర్భంగా శ్రీకాకుళం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సమావేశానికి కళింగ వైస్యులు సంఘం హాజరయ్యారు. కళింగవైశ్యులకు రాబోయే స్థానిక ఎన్నికల్లో దక్కాల్సిన ప్రాధాన్యత గురించి, జీవో నెంబర్ 25 ఇంప్లిమెంటేషన్ కాకపోవడంతో కళింగ వైశ్యులు విద్యా వైద్య రాజకీయ రంగాల్లో అవకాశాలు కోల్పోతున్నారని, తక్షణం జీవో ఇంప్లిమెంటేషన్ కావాల్సిన అవసరం ఉందని,ఓబిసి ప్రక్రియ వేగవంతం గురించి వినతి పత్రాలు సమర్పించిన కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్లు,కళింగ వైశ్య సంఘాల నాయకులు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ కళింగ కోమటి కార్పొరేషన్ డైరెక్టర్లు వూన సంతోష్ కుమార్, బెల్లాన శ్రీకాంత్, జామి వెంకటరావు, శాసనపురి మధుబాబు, శ్రీకాకుళం జిల్లా కళింగ వైశ్య సంఘ అధ్యక్షులు సానా షన్ముఖరావు, ఉపాధ్యక్షులు మల్ల బాబురావు, కోశాధికారి కోరాడ రమేష్, గంటేటి సూర్యప్రకాష్.తదితరులు పాల్గొన్నారు.

# హైందవ దళిత సేన - గో రక్షా రథయాత్ర ప్రారంభం


### - ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు సాగనున్న యాత్ర

**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** హిందువులు కు ఆరాధన దైవం. సకల దేవతలకు కొలువైయున్న గోమాత. పూర్వం కాలం నాటి నుంచి గోమాత తో కలిసి జీవించే విధానం ఉండేది గోమాత గొప్పతనం విశిష్టత వలన ఈ ప్రపంచ మానవాళికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. వాటితో మన జీవన విధానం ముడిపడి ఉంది. నేడు



అటువంటి పరిస్థితి లేదు. గో మాత గో సంతతిని రక్షించుకోవాలి గోమాత ను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి అనే నినాదంతో " గో రక్ష రథయాత్ర" ని ధర్మో రక్షతి రక్షిత ఫౌండేషన్ తో హైందవ దళిత సేన ప్రారంభించారు. శుక్రవారం ఉదయం రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద లక్ష్మీ గణపతి హోమము గోపూజ కార్యక్రమం చేస్తూ గోరక్ష రథయాత్ర స్వేచ్ఛ వతి అమ్మవారి ఆలయము ,వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయము దర్శించుకుని ప్రారంభించారు.ఈ యాత్ర ఇచ్ఛాపురం నుండి హిందూపురం వరకు ఉన్న ఎంపీ ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్ లకు 9 అంశాలతో కూడుకున్న వినతి పత్రాన్ని సమర్పిస్తూ.. గ్రామాలు, పట్టణాలు వివిధ దేవాలయాలు పుణ్యక్షేత్రాలు దర్శించుకుంటూ గ్రామ పెద్దలకు, దేశంలో ఉన్న అనేక హిందూ సంఘాలకు కార్యక్రమం వివరాలు తెలియపరుస్తూ హిందువులను ఐక్యతతో చైతన్య పరుస్తూ.. ఈ యాత్ర కొనసాగుతుందని నిర్వాహకులు తెలియపరిచారు. ఈ కార్యక్రమం హైందవ దళిత సేన అధ్యక్షులు మట్టకోయ పోతురాజు విజయవాడ ప్రారంభించారు. ధర్మో రక్షతి రక్షిత ఫౌండేషన్ అధ్యక్షులు భూశింసత్యనారాయణ, భువనేశ్వరి పీఠాధిపతి కళ్యాణనంద స్వామీజీ శ్రీ శైలం, ప్రముఖ వ్యాపారవేత్త పితాని సత్యనారాయణ కాకినాడ ఈ కార్యక్రమం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ సభ్యులు,ఆర్ఎస్ఎస్ సభ్యులు, బిజెపి సభ్యులు, రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ,శివ స్వాములు, ఆంజనేయ స్వాములు, హిందూ భక్తులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో వర్షపు నీరు నిల్వ



**నరసన్నపేట, మే 1 (వార్త):** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని పలు వీధుల్లో శుక్రవారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షానికి వర్షపు నీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మారుతి నగర్--2, గర్ల్స్ హై స్కూల్ రోడ్, పెద్దపేట, బొంతల వీధి ప్రాంతాల్లో నీరు నిలిచిపోయినట్లు స్థానికులు తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాలువలు సక్రమంగా లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని వారు అంటున్నారు. పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి నిల్వ నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఎం పర్యటన విజయవంతం చేద్దాం

### - శాఖల సమన్వయంపై ఎమ్మెల్యే దిశా నిర్దేశం



**జలుమూరు, మే 1 (వార్త):** ఈ నెల 9న అక్కురాడలో జరగనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి పిలుపునిచ్చారు. అక్కురాడ గ్రామ సచివాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎటువంటి లోపాలు లేకుండా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దీనికి సంబంధించి రెవెన్యూ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. శాఖల వారీగా సమీక్ష నిర్వహించి అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్, రచ్చబండ, కార్యకర్తల సమావేశ ప్రదేశాలను పరిశీలించారు. గ్రామాల్లో ఉన్న మౌలిక వసతులను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె. సాయి ప్రత్యూష, డ్వామా పీడీ లవరాజు, ఎంపీడీవో బి. చిన్నమ్మడు, తహశీల్దార్ జె. రామారావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షుడు వెలమల రాజేంద్ర నాయుడు, యూనిట్ ఇంచార్జి నక్క రమేష్, చల్ల నారాయణరావు, ముసలినాయుడు, చంచల అప్పారావు, రమణ పాల్గొన్నారు.

## అయోధ్య నాట్య ప్రదర్శనకి ఇచ్ఛాపురం కళాకారులు

**ఇచ్ఛాపురం, మే 1(వార్త):** సనాతన సంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో కాశి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ ఫెస్టివల్ 2026 వారణాసి అస్సీ ఘాట్ లో ఈ నెల 4 సోమవారం నాట్య ప్రదర్శనలు జరగనున్నాయి . అయోధ్యలో 6బుధవారం నాట్య ప్రదర్శనలు జరగనున్నాయి . ఈ కార్యక్రమానికి స్వేచ్ఛా నృత్య తరంగిణి కూచిపూడి భరతనాట్యం జానపద నాట్య శిక్షణాలయం నాట్య కళాకారులు ఎంపికయ్యారు.నాట్య ప్రదర్శనలో పాల్గొననున్న నాట్య గురువు మంగి దివ్య శిష్య బృందం కె. కుమార్. సిహెచ్ భూమిక. పి చార్వి. టి. చైత్ర. డి. అక్షిత. పి వర్ణిక. బి. జోష్న నాట్య ప్రదర్శ నలో పాల్గొననున్నారు. కళాకారులతోపాటు అకాడమీ అధ్యక్షులు కె. గోవిందరావు కోశాధికారి మంగి దాలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.



## జట్టు కళాసీ యూనియన్ 46వ వార్షికోత్సవం



**నరసన్నపేట, మే 1(వార్త):** నరసన్నపేటలో జుట్టూ కళాసీ యూనియన్ ఆధ్వర్యంలో 46వ వార్షికోత్సవం, మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో యూనియన్ జెండాను ఆవిష్కరించి కార్మికుల కృషిని స్మరించుకున్నారు. అనంతరం జరిగిన సభలో యూనియన్ నాయకులు కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు సంఘాలు బలంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, కార్మికులే దేశ నిర్మాణానికి ప్రధాన శక్తి అని, వారి కృషి వల్లే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన మాట్లాడుతూ, కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడితేనే విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. మహిళా కార్మికులకు మరింత ప్రోత్సాహం అవసరమని, సమాన అవకాశాల కల్పనలో సమాజం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ జామి వెంకట్రావు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, నరసన్నపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడపా చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు, జుట్టూ కళాసీ యూనియన్ అధ్యక్షులు కింజరాపు ముసలినాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి బెవర రాము, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, పట్టణ అధ్యక్షుడు కింజరాపు రామారావు, యూనిట్ ఇంచార్జ్ పీస కృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు రావాడ గణపతిరావు తదితరులు, యూనియన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో శ్రామికులే అసలైన భాగస్వాములు

### పలాసలో శ్రీకాంత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**పలాస, మే 1 (వార్త):** పోరాడితే పోయేదేమీ లేదని.. బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదాన్ని కార్మికులందరూ స్ఫూర్తిగా తీసుకొని ఐక్యమత్యంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సీనియర్ కౌన్సిలర్, కార్మిక సంఘాల గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా పలాసలో పలు కార్మిక సంఘాలు ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో ఆయన పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ సంఘాలకు చెందిన కార్మికులతో కలసి ఆయన పట్టణంలో బైక్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ, కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించిన రోజే మే డే అని ఆయన పేర్కొన్నారు.



శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని, శ్రమ జీవుల చెమట చుక్కలతో నడుస్తున్న ఈ సమాజంలో వారి కష్టసుఖాలు, హక్కులు, సంక్షేమంపై చర్చించాల్సిన అవసరం ఈ రోజుల్లో మరింత పెరిగిందన్నారు. కార్మికుల జీవన విధానం మారుతున్నప్పటికీ, వారి సమస్యలు మాత్రం కొత్త రూపాల్లో తిరిగి ఎదురవుతున్నాయి అన్నారు. కార్మికుడు సమాజానికి వెన్నెముక అని అన్నారు. కర్మాగారాల నుంచి నిర్మాణరంగం వరకు, వ్యవసాయం నుంచి సేవారంగం వరకు, ఇతర అనేక సంఘటిత, అసంఘటిత రంగాలలోనూ కార్మికుల పాత్ర అపార మైనది అన్నారు. అయితే వారి జీవన పరిస్థితులను పరిశీలిస్తే, ఇంకా అసమానతలు, అన్యాయాలు తొలగిపోలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల కార్మికులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడం, కొత్త పరిజ్ఞానాన్ని ఆర్జించడం అత్యవసరమని, అదేవిధంగా కార్మికుల ఐక్యతే ప్రధానం బలమని, సంఘటితంగా ఉంటేనే హక్కులను సాధించగలమన్నారు. మేడే మనకు గుర్తుచేసే ప్రధాన సందేశం ఏమంటే, శ్రమకు గౌరవం, కార్మికుడికి న్యాయం జరగాలని, అందుకు ప్రభుత్వాలు కార్మిక సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, యాజమాన్యాలు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, అదేవిధంగా కార్మికులు ఐక్యంగా ఉండాలని, పై మూడు కలిసినప్పుడే, సమానత్వంతో కూడిన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ఈ మేడే వేడుకల్లో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పెంటిభద్రలో డయాలసిస్ పెన్షన్ అందజేత

**పలాస, మే 1 (వార్త):** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు పెంటిభద్ర గ్రామంలో డయాలసిస్ బాధితుడికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.10,000 పెన్షన్‌ను శుక్రవారం అందజేశారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు, సవర కూర్మారావు అనే లబ్ధిదారుడికి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు ఈ పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం కాశీబుగ్గ క్లస్టర్ కన్వీనర్, వార్డు ఇన్‌చార్జి సవర రాంబాబు సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న డయాలసిస్ రోగులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు ఎంతో ఊరట కలిగిస్తుందని తెలిపారు. వైద్య ఖర్చులు, రవాణా వ్యయాలు, కుటుంబ ఆర్థిక ఇబ్బందుల మధ్య డయాలసిస్ రోగులకు నెలకు రూ.10,000 పెన్షన్ ఒక ముఖ్యమైన భరోసాగా నిలుస్తుందని అన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కామేశ్వరరావు అన్నారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందించడంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురపాల నాగరాజు, కొవ్వూరు సురేష్, గ్రామస్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సారవకోటలో టెన్త్ టాపర్లకు ఘన సత్కారం



**సారవకోట, మే 1 (వార్త):** ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో సారవకోట మండలంలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించినట్లు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) మడ్డు వెంకటరమణ తెలిపారు. శుక్రవారం సాయంత్రం సారవకోట ఎంఆర్సీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మండలంలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శ్రమ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సారవకోటలో వరుస దొంగతనాలు

### - భయాందోళనలో ప్రజలు, గాలింపులో పోలీసులు



**సారవకోట, మే 1(వార్త):** సారవకోట మండలంలో వరుసగా జరుగుతున్న దొంగతనాలు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. గత రెండు నెలల్లో చోటు చేసుకున్న చోరీ ఘటనలు ప్రజల్లో ఆందోళనను పెంచుతున్నాయి. అవలింగిలో 25.5 తులాల బంగారం, రూ.1.5 లక్షల నగదు దొంగిలించబడగా, బైదలాపురం గ్రామంలో మరో ఘటనలో 7 తులాల బంగారం మాయమైంది. ఈ మూడు చోరీలు ఒకే ముఠా చేసినవిగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దొంగతనాలపై బాధితులు తమ ఆస్తులు తిరిగి దొరుకుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. మరోవైపు పోలీసులు కేసులు నమోదు చేసి గాలింపు చర్యలను వేగవంతం చేశారు. గ్రామాల్లో రాత్రి పూట భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. పోలీసులు కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, ఎటువంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## సచివాలయాల్లో పనిచేయని యూపీఎస్‌లు



**సారవకోట, మే 1 (వార్త):** సారవకోట మండలంలోని 20 గ్రామ సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఫైబర్ నెట్‌వర్క్ యూపీఎస్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో ఆన్‌లైన్ సేవలను మెరుగుపరచడానికి వీటిని ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుతం సాంకేతిక సమస్యల కారణంగా పనిచేయడం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో సచివాలయ సిబ్బంది తమ వ్యక్తిగత మొబైల్ ఫోన్ల ద్వారా హాట్‌స్పాట్ కనెక్ట్ చేసి కంప్యూటర్లలో పనులు నిర్వహిస్తున్నారు. దీని వల్ల సేవలలో ఆలస్యం జరుగుతుండటంతో పాటు సిబ్బందికి అదనపు భారం పడుతోంది. ఫైబర్ నెట్‌వర్క్, యూపీఎస్ వ్యవస్థలు సక్రమంగా పనిచేయకపోవడం వల్ల ప్రజలకు అవసరమైన ఆన్‌లైన్ సేవలు అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. తక్షణమే ఈ సమస్యను గుర్తించి సాంకేతిక లోపాలను సరిచేసి సేవలను పునరుద్ధరించాలని వారు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సచివాలయాల సేవలు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వైభవంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

### - గాంధీ విగ్రహం, జెండా ఆవిష్కరణ

**నరసన్నపేట, మే 1 (వార్త):** నరసన్నపేటలోని ఆదివరపుపేట వీధిలో శ్రీశ్రీశ్రీ సంతోషిమాత భవన కార్మిక సంఘ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి, అనంతరం కార్మిక సంఘ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో కార్మికుల పాత్ర అపారమని, ప్రతి రంగంలో వారి శ్రమే పురోగతికి పునాది అని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్మికుల హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఆయన అన్నారు. మేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, రాష్ట్ర పొందర కూరాకుల కార్పొరేషన్ ఛైర్మన్ దామోదర నర్సింహులు, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ జామి వెంకట్రావు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ శిమ్మ చంద్రశేఖర్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అడపా చంద్రశేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు కింజరాపు రామారావు, యూనిట్ ఇంచార్జులు పీస కృష్ణ, బోయిన సతీష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు రావాడ గణపతిరావు, భవన నిర్మాణ కార్మిక సంఘ అధ్యక్షుడు తర్ర లక్ష్మణరావు తదితరులు, సీఐటీయూ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.




# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**పలాస, మే 1 (వార్త):** నాలుగు లేబర్ కోడ్లును రద్దు చేయాలని, ఉపాదీ హామీ పథకాన్ని చట్ట పరిధిలో ఉంచాలని కామ్రేడ్ మద్దిల మల్లేశ్వర రావు డిమాండ్ చేశారు. కాశీబుగ్గ కోసంగిపురం జంక్షన్ వద్ద శ్రామిక ప్రజల సామాజిక భవనం వద్ద 140 ఏళ్ల మేడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్మిక వర్గ పతాకాన్ని సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిల మల్లేశ్వరరావు చేతులుగా మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మద్దిల మల్లేశ్వర రావు మాట్లాడుతూ కార్మిక హక్కుల నాణ్యతను పెంచడం, వాటి పరిధిని విస్తరించడం, కార్మిక చట్టాల అమలును మెరుగుపరచడం బదులు, ఈ కొత్త కోడ్లు భారత కార్మికుల విస్తృత వర్గాలను ఒక విధమైన కార్పొరేట్ జంగిల్ రాజ్‌కు లోబరుస్తున్నాయని ఆయన మండిపడ్డారు. అంతర్జాతీయ కార్మిక వర్గం దశాబ్దాల పాటు పోరాటాలు చేసి, గొప్ప త్యాగాలు చేసి, ప్రాథమిక కార్మిక హక్కులను సాధించిందన్నారు. ఇప్పుడు కొత్త కార్మిక చట్టాలు, కార్మిక వ్యతిరేక అణచివేత, కమ్యూనిస్టులపై దాడులతో ప్రభుత్వం భారత కార్మిక ఉద్యమం సాధించిన చారిత్రక విజయాలను వెనక్కి తిప్పడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఈ ప్రయత్నాన్ని విఫలం చేయడానికి విప్లవ కమ్యూనిస్టులు కాంట్రాక్ట్ కార్మికులు, యువత, మహిళా కార్మికులు, రైతులు, విద్యార్థులను ఒక బలమైన రాజకీయ ప్రవాహంగా ఏకం చేయాలని, స్వాతంత్ర్య పోరాట కాలంలో హిందుత్వ శక్తులు, బ్రిటిష్ వలస పాలనతో కలిసినట్లే, నేటి పరిస్థితుల్లో మోదీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ అమెరికా-ఇజ్రాయెల్ ప్రభావానికి లోబడుతున్నట్లు కనిపిస్తోందని తెలిపారు. కార్మిక హక్కుల కోసం పోరాటం ఒక శక్తివంతమైన ఫాసిజం వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంగా మారి, భారతదేశాన్ని కొత్త స్వాతంత్ర్య దశలో ముందుకు తీసుకెళ్లాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు తామాడ సన్యాసిరావు, మద్దిల రామారావు, ఎఐసిసిటియు జిల్లా నాయకులు కుత్తుం దుష్యంత్, పి. నాగేశ్వరావు, కె. లోకనాదం, యమ్ వెంకటరావు, పి. అప్పారావు, వి.అప్పయ్య, పాపయ్య, నారాయణ, జగదీష్, తదితరులు తాఫీ మేస్త్రి సంఘనాయులు, ఉపాదీ కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

## పలాసలో సేవా జల్లు

### – మెగా వైద్య శిబిరానికి భారీ స్పందన!

### - జర్నలిస్టుల సేవా స్ఫూర్తి శభాష్

### - మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



**పలాస, మే 1 (వార్త):** పలాసలో సేవా స్ఫూర్తి మరోసారి సజీవంగా కనిపించింది. పలాస జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు, మెడికల్ షాపుల యాజమానుల సహకారంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వందలాది మంది ప్రజలు ఈ శిబిరానికి తరలివచ్చి ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మే డే సందర్భంగా కార్మికుల ఆరోగ్యానికి అంకితమైన ఇటువంటి సేవా కార్యక్రమాలను అందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజ సేవలో జర్నలిస్టులు ముందుండటం అభినందనీయమని కొనియాడిన ఆయన కరోనా కష్టకాలంలో కూడా జర్నలిస్టులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు.

ఈ మెగా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ మల్లేశ్వరరావు, భీమారావు, హేమచందర్, కూన మోహనబాబు, టి బాలకృష్ణ, రామ నరేష్, కూన పవన్ కుమార్, బమ్మిడి రోహిత్, టీ పాప నాయుడు, మల్ల ఫణేంద్ర, కృష్ణ చంద్ర త్రిపాఠీ తదితరులు పాల్గొని రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మెడికల్ అసోసియేషన్ సభ్యులు ఉచితంగా మందులు పంపిణీ చేసి సేవా కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించారు. జర్నలిస్టులు నేతాజీ, జయంత్, సురో, రమేష్, కృష్ణ, ఎన్. రమేష్, పి. కృష్ణ, ఆర్. రమేష్, సంతోష్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా పలాసలో నిర్వహించిన ఈ మెగా వైద్య శిబిరం... ప్రజలకు ఆరోగ్య భరోసాను అందిస్తూ, సేవా భావానికి చిరునామాగా నిలిచింది.

## కత్తిరివానిపేటలో ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు



**పోలాకి, మే 1 (వార్త):** పేదల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా పోలాకి మండలం మబగాం పంచాయతీ కత్తిరివానిపేట కాలనీలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బగ్గు అర్చన పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఉదయం నుంచే వర్షం కురుస్తున్నప్పటికీ సేవా కార్యక్రమాన్ని నిలిపివేయకుండా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ, పేదల సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు. ప్రతి నెలా ఎలాంటి ఆలస్యం లేకుండా పింఛన్లు అందించడం ద్వారా పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయిలోనే లబ్ధిదారులకు సేవలు అందేలా పటిష్టమైన వ్యవస్థను అమలు చేస్తున్నామని, దీని వల్ల వృద్ధులు, దివ్యాంగులకు ఎంతో ఊరట కలుగుతోందన్నారు. వర్షం వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా సేవలు కొనసాగించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలని కూటమి ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పోలాకి మండల పార్టీ అధ్యక్షుడు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాయ రవి, మెండ రాము, ఎంపీడీవో, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానికులు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా తమ వద్దకే వచ్చి పింఛన్లు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మందస హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

**మందస, మే1(వార్త):** మందస పట్టణంలోని హైస్కూలు విద్యార్థులు ప్రతిభ చూపారు. శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తూ.. 10వ తరగతి పరీక్షలను రాసిన విద్యార్థుల మంచి ఫలితాలను సాధించారు. సంపదగౌడో అనే విద్యార్థిని 589 మార్కులు సాధించగా.. కార్తీక్ గౌడో 588, సానెడ లిఖిత్ కుమార్ 574, సిద్ధార్థ కుమార్ గౌడో 570, పత్రి షణ్ముఖరావు 567 మార్కులు పొందారు. 130 మంది విద్యార్థులకు 110 మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో 9మంది విద్యార్థులకు 550 మార్కులు దాటగా.. 26మందికి 500 మార్కులు దాటాయి. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శ్రీరాజా శ్రీనివాస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమస్థానం దక్కింది. పదవ తరగతి పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు మక్కా శ్రీనివాసరావు, పండి మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు అభినందించారు.







## బగ్గు అర్చనకు ఘన స్వాగతం

### - నరసన్నపేటలో భారీ ర్యాలీ



**నరసన్నపేట, మే 1 (వార్త):** నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి తిరిగి వాచినా సందర్భంగా గురువారం సాయంత్రం నరసన్నపేట పట్టణంలో ఘన స్వాగతం లభించింది. పార్టీ శ్రేణులు, తెలుగు తమ్ముళ్లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పసుపుమయంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చన, శాసనసభ్యులు బగ్గు రమణమూర్తితో కలిసి పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ కేంద్ర మంత్రి కింజరాపు యర్రం నాయుడు విగ్రహానికి నివాళులు అర్పించి భారీ ర్యాలీగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కార్యక్రమం కొనసాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అర్చన మాట్లాడుతూ, తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన పార్టీ అధినేతలు, కార్యకర్తలు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ నాయకులు నారా లోకేష్, కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్న నాయుడు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే పనిలో ముందుండి పనిచేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య వ్యాపార సంఘ సభ్యులు, కార్మిక సోదరులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మిక దినోత్సవంలో ధర్మాన తేజ్ కుమార్



**నరసన్నపేట, మే 1 (వార్త):** నరసన్నపేట పట్టణంలో జట్టు కలసి యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక దినోత్సవ (మేడే) వేడుకల్లో సారవకోట మండలం తెలుగుదేశం పార్టీ రథసారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ కమిటీ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సారవకోట మాజీ ఎంపీటీసీ కోన వెంకటేష్, సారవకోట మండల తెలుగు యువత అధ్యక్షుడు పిళ్ళా నందకిషోర్, ఇచ్ఛాపురం సోమేశ్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో జట్టు కలసి యూనియన్ సభ్యులు, నాయకులు, కార్మికులు పాల్గొని మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## నూతన బీటీ రోడ్డు ప్రారంభం



**పలాస, మే 1 (వార్త):** పలాస మండలం కొబ్బరి చెట్లూరు రైల్వే గేట్ నుండి నీలావతి వయా కొత్తూరు వరకు రూ.114 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తారు రహదారిని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సంయుక్తంగా శుక్రవారం ప్రారంభించారు. ప్రాంత ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ రహదారి నిర్మాణం చేపట్టగా, పనులు పూర్తవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. ఈ రహదారి ద్వారా కొబ్బరి చెట్లూరు, నీలావతి, కొత్తూరు పరిసర గ్రామాల ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపారులు ఎంతో ప్రయోజనం పొందనున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రహదారులు, వంతెనలు, ప్రజా సౌకర్యాల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ పలాస నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మిక సోదరుల ఐక్యత వర్ధిల్లాలి

**పలాస, మే 1 (వార్త):** ప్రపంచ కార్మిక సోదరుల ఐక్యత వర్ధిల్లాలని సూదికొండ క్యాజు లేబర్ అసోసియేషన్ అధ్యక్షులు శిష్టు గోపీ అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న క్యాజు లేబర్ అసోసియేషన్ (లేబర్ కాలనీ, సూదికొండ) వారి ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్మికులను ఉద్దేశించి యూనియన్ నాయకులు మాట్లాడుతు కార్మికులు అందరు ఐక్యమత్యంగా పోరాటం చేసి కార్మికుల హక్కులను కాపాడుకోవాలని చెప్పారు. ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేకంగా విధానాలు పైన కార్మిక సోదరులందరు ఐక్యమత్యంగా పోరాటం చేసి, ప్రభుత్వాలు కార్మికుల పట్ల చేస్తున్న తప్పులను తెలుసుకొని, కార్మికులహక్కులను పరిరక్షించి వారి సంక్షేమం కొరకు ప్రభుత్వాలు కృషి చేసే విధంగా మనం పోరాటం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాజు లేబర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంబటి.ఆనందరావు, ఉపాధ్యక్షుడు లండ.రమణ, కోశాధికారి సమ్యాన శాంతమూర్తి, కార్యదర్శి గజ్జి.బాలయ్య, కార్యదర్శి బగాది సింహాచలం, మునిసిపల్ మాజీ కో-అప్షన్ సభ్యుడు బమ్మిడి.సంతోష్ కుమార్, పినాకన ముకుంద, కోనేరు.కాళిదాసు, కొల్లి.దుర్గారావు, కోవిరి.జగన్, జోగి.నాగేశ్వరరావు, చీకటి.కమరాజు, రెయ్య.ధర్మారావు కుందు.అప్పన్న, చిన్నారావు పాల్గొన్నారు.




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts college wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546